887) మిశ్రమోహన

ప॥ కొమ్మసింగారము లివి కొలది వెట్టగ రావు। పమ్మిన యీసొబగులు భావించరే చెలులు॥

చ॥ చెలియ పెద్దతురుము చీకట్లు గాయగాను। యెలమి మోముకళలు యెండ గాయగా।
బలిసి రాతిరియు పగలు వెనకముందై। కలయ కొక్కట మించీ కంటిరటే చెలులు॥

చ॥ పొందుగ నీకెచన్నులు పొడవులై పెరుగగా। నందమై నెన్నడుము బయలై వుండగా।
ఇందునే కొండలు మిన్ను గిందుమీదై యొక్కచోనే। చెంది వున్న విచి వొ చూచితిరటే చెలులు॥

చ॥ శ్రీవేంకటేశువీపున జేతు లీకె గప్పగా। యీవల నీతనిచేతు లీకె గప్పగా।
ఆవల గొమ్మలు దీగె ననలు గొనలు నల్లి। చేవ దేరీని తిలకించితిరటే చెలులూ॥